## 12. మస్జిద్ వైపుకు బయలుదేరునపుడు పఠించు దుఆ

١٩- «اللَّهُمَّ اجْعَلْ فِي قَلْبِي نُورًا، وَفِي لِسَانِي
نُورًا، وَفِي سَمْعِي نُورًا، وَفِي بَصَرِي نُورًا، وَمِنْ
فَوْقِي نُورًا، وَمِنْ تَحْتِي نُورًا، وَعَنْ يَمِينِي نُورًا،
وَعَنْ شِمَالِي نُورًا، وَمِنْ أَمَامِي نُورًا، وَمِنْ خَلْفِي
نُورًا، وَاجْعَلْ فِي نَفْسِي نُورًا، وَأَعْظِمْ لِي نُورًا،
وَعَظِّمْ لِي نُورًا، وَاجْعَلْ لِي نُورًا، وَاجْعَلْنِي
نُورًا، اللَّهُمَّ أَعْطِنِي نُورًا، وَاجْعَلْ فِي عَصَبِي
نُورًا، وَفِي لَحْمِي نُورًا، وَفِي دَمِي نُورًا، وَفِي
شَعْرِي نُورًا، وَفِي بَشَرِي نُورًا» [«اللَّهُمَّ اجْعَلْ لِي
نُورًا فِي قَبْرِي.. وَنُورًا فِي عِظَامِي»] [«وَزِدْنِي

نُورًا، وَزِدْنِي نُورًا، وَزِدْنِي نُورًا»] [«وَهَبْ لِي نُورًا عَلى نُورٍ»].

**19. అల్లహుమ్మజ్అల్ ఫీ ఖల్బీ నూరన్, వ ఫీ లీసానీ నూరన్, వ ఫీ సమ్ఈ నూరన్, వ ఫీ బసరీ నూరన్, వ మిన్ ఫౌఖీ నూరన్, వ మిన్ తహ్తి నూరన్, వ అన్ యమీనీ నూరన్, వ అన్ షిమాలీ నూరన్, వమిన్ అమామీ నూరన్, వమిన్ ఖల్ఫీ నూరన్, వజ్అల్ ఫీ నఫ్సీ నూరన్, వ అఅదిములీ నూరన్, వ అద్దిము లీ నూరన్, వజ్అల్ లీ నూరన్, వజ్అల్నీ నూరన్, అల్లాహుమ్మ ఆతినీ నూరన్, వజఅల్ ఫీ అసబీ నూరన్, వ ఫీ లహ్ మీ నూరన్, వఫీ దమీ నూరన్, వ ఫీ షఅరీ నూరన్, వ ఫీ బషరీ నూరన్.[1] (అల్లాహుమ్మ అజ్అల్ లీ నూరన్ ఫీ ఖబ్రీ ... వ నూరన్ ఫీ ఇదామీ)[2] (వ జిద్ నీ నూరన్, వ జిద్ నీ నూరన్, వ జిద్ నీ నూరన్)[3] (వహబ్ లీ నూరన్ ఆలా నూరిన్).[4]**

ఓ అల్లాహ్! నా హృదయంలో వెలుగును నింపు, నా నాలుకలోనూ, నా చెవులలోనూ, నా కళ్ళలోనూ వెలుగును నింపుము. నా పైనుండీ, క్రింది నుండీ, ముందు నుండీ, వెనుక నుండీ నాకు కాంతిని ప్రసాదించు. ఓ

---

1. చూడుము : ఈ పదాలన్ని అల్ బుఖారీలో 11/116 సంఖ్య 6316, మరియు ముస్లిం 1/526, 529, 530 మరియు సంఖ్య 763.

2. అత్తిర్మిదీ 3419 సంఖ్య, 5/483.

3. అల్ అదబ్ అల్ ముఫ్రద్ లో అల్ బుఖారీ సంఖ్య 695 పుట 285లో దీనిని ఉల్లేఖించారు, మరియు దీని సనదులు సహీహుల్ అదబ్ అల్ ముఫ్రద్ సంఖ్య 536 సత్యమైనవేనని అల్బానీ అన్నారు.

4. దీనిని ఇబ్ను హజర్ ఫత్హుల్ బారీలో ప్రస్తావించారు మరియు ఇబ్ను ఆసిం కితాబుద్దుఆలో పేర్కొన్నారని తెలిపారు. చూడుము అల్ ఫతహ్ 11/118, మరియు వివిధ ఉల్లేఖనాల నుండి 25 విషయాలు సమకూర్చబడినవని తెలియజేశారు.

అల్లాహ్! నాలో వెలుగును నింపుము. నాకు చాలా వెలుగును ప్రసాదించు, నాకు చాలా అధికంగా వెలుగును ప్రసాదించు. నా కొరకు వెలుగును ప్రసాదించు, నన్ను కూడా వెలుగును చేయి. ఓ అల్లాహ్ నాకు వెలుగును ప్రసాదించు. నా నరాలలో వెలుగును నింపుము, నా మాంసములో వెలుగును నింపుము, నా రక్తములో వెలుగును నింపుము, నా వెంట్రుకలలో వెలుగును నింపుము, నా చర్మములోనూ వెలుగును నింపుము. (ఓ అల్లాహ్ నా ఖబ్ర్‌లో వెలుగును నింపుము, నా ఎముకలలోనూ వెలుగును నింపుము.) (నాకు వెలుగును హెచ్చింపుము, నాకు వెలుగును హెచ్చింపుము, నాకు వెలుగును హెచ్చింపుము.) (నాకు వెలుగుపై వెలుగును ప్రసాదించుము.) (బుఖారీ, ముస్లిం).